**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శుక్రవారం 4 అక్టోబర్ 2024 | పేజీలు :4 వేల : 2.00


## కేంద్ర నిధులతోనే నయీంనగర్ బ్రిడ్జి

# బీజేపీ జిల్లా అధ్యక్షురాలు




**మన వార్త** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే వరంగల్ నగర అభివృద్ధి జరుగుతోందని, నయీంనగర్ బ్రిడ్జిని కూడా ఆ నిధులతోనే నిర్మించారని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి చెప్పారు. సెంట్రల్ ఫండ్స్‌తో కట్టిన బ్రిడ్జిని తామే కట్టామంటూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ రోడ్డెక్కడం కరెక్ట్ కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, నాయకుడు చాడ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బుధవారం నయీంనగర్ బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ఫండ్స్‌తో కట్టిన బ్రిడ్జికి 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇచ్చిందన్నారు. కానీ అంతా తామే చేసినట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గత పదేండ్లలో ఎమ్మెల్యేగా వినయ్‌భాస్కర్ చేసిందేమీ లేదని, పది నెలల్లో రాజేందర్‌రెడ్డి కొత్తగా చేస్తుందేమీ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతల తీరు సొమ్మొకరిది సోకొకరిది అన్నట్టుగా మారిందని ఎద్దేవా చేశారు. చేతనైతే వరంగల్ ఎయిర్‌పోర్టుకు కావాల్సిన భూమి ఇవ్వాలని సవాల్ చేశారు. అంతకుముందు మహాత్మాగాంధీ ఫొటోకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొలను సంతోష్‌రెడ్డి, కొండి జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు చాడ స్వాతి, గుజ్జుల వసంత నాయకులు ఆకులశ్రీకాంత్, నర్మెట్ట శ్రీనివాస్, దొంతుల వాసుదేవరెడ్డి, శనిగరపు విజయ్, ప్రభాకర్‌రెడ్డి, తీగల భరత్‌గౌడ్, కందగట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

# ఎస్పీ అఖిల్ మహాజన్?




**మన వార్త** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని రాజన్నసిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్?మహాజన్? పోలీసులను ఆదేశించారు. బుధవారం టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్షించారు. స్టేషన్‌లో విధుల నిర్వహణపై సిబ్బందిని ఆరా తీశారు. టెంపుల్ టౌన్ వేములవాడలో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయన వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సీఐ వీరప్రసాద్, ఎస్‌ఐ అంజయ్య ఉన్నారు.బోయినిపల్లి,: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద జంక్షన్‌ను పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు అడిగి తెలుసుకొని, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ పృధ్వీధర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## చేపల పెంపకంతో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి..



**మన వార్త** లోయర్ మానేరులో చేప పిల్లల విడుదలమత్స్య ఉత్పత్తిలో కరీంనగర్ అగ్రస్థానం.కుల వృత్తిదారుల సంక్షేమమే సీఎం ధ్యేయం హుస్నాబాద్‌లో అన్ని చెరువుల్లో చేపల పెంపకం.రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆంధ్రప్రభ స్మార్ట్, కరీంనగర్ : చేపల పెంపకంతోనే మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అధ్యక్షతన లోయర్ మానేరు డ్యాంలో చేప పిల్లలను విడుదల చేశారు. తొలుత గంగమ్మ తల్లికి మంత్రి పొన్నం పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు. చేప పిల్లలు ఎంత ఉత్పత్తి జరిగితే అంతమేర మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని, తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు.కుల వృత్తిదారుల సంక్షేమమే సీఎం ధ్యేయం%ా%కుల వృత్తిదారుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని మంత్రి పొన్నం అన్నారు. సీఎం కృషి వల్ల చేప పిల్లల విడుదల కార్యక్రమం చేపట్టామని చెప్పారు. మానేరులో 30లక్షల చేప పిల్లలు కాదు 60లక్షల చేప పిల్లల కేపసిటీ ఉందన్నారు. ఈ ప్రాంతంలో చేప పిల్లల ఉత్పత్తి లో కరీంనగర్ ఉత్తర తెలంగాణ లోనే పెద్దదన్నారు. హుస్నాబాద్ లో అన్ని చెరువుల్లో కూడా చేప పిల్లలు పంపిణీ కి మూడు జిల్లాల అధికారులతో మాట్లాడి ఉపాధి కల్పించేలా చేస్తున్నామన్నారు.కోల్డ్ స్టోరేజీలు పెట్టుకుంటామంటే రాయితీ రుణాలు.చేప పిల్లల ఉత్పత్తి చేసి ఉపాధి పెంచుకునే వారికి అండగా ఉంటామని, కోల్డ్ స్టోరేజ్ లు పెట్టుకుంటామంటే సబ్సిడీ ద్వారా రుణాలు ఇస్తామని మంత్రి పొన్నం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఫిష్ ఎక్స్పోర్ట్ కూడా చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ సునీల్ రావు, ఫిషరీస్ కమిషనర్ ప్రియాంక ఆలా, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్




**మన వార్త** పండుగ వేళ రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ చెప్పింది. దేశంలోని రైల్వే శాఖ ఉద్యోగులకు బోనస్ ప్రకటించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రైల్వే శాఖలోని 11.72 లక్షల మంది ఉద్యోగులకు బోనస్ దక్కనుంది.ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఇవాళ (అక్టోబర్ 3) కేంద్ర కేబినెట్ భేటీ జరిగింది. ఈ భేటీలోనే రైల్వే ఉద్యోగాలకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదనలకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దీంతో పాటు ఈ భేటీలో మరికొన్ని కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. దేశంలోని మరో ఐదు భాషలకు ప్రాచీన హోదా ఇచ్చేందుకు మంత్రివర్గం పచ్చ జెండా ఊపింది. కేబినెట్ నిర్ణయంతో మరాఠీ, బెంగాలీ, అస్సామీస్, పాళీ, ప్రాకృతం భాషలకు ప్రాచీన హోదా దక్కింది. ఇప్పటి వరకు దేశంలోని ఆరు భాషలకు మాత్రమే ప్రాచీన హోదా ఉంది. తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడ, మలయాళం, ఒడియా ఈ ఆరు భాషలకు మాత్రమే ఇప్పటి వరకు ప్రాచీన హోదా ఉండగా.. తాజాగా మరో ఐదు భాషలు ఈ జాబితాలో చేరాయి. దీంతో దేశంలో ప్రాచీన హోదా కలిగిన భాషాల సంఖ్య 11కు చేరింది. ఇదిలా ఉండగా.. రూ.10,103 కోట్లతో వంటనూనె నూనె గింజల జాతీయ మిషన్?కు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీంతో పాటుగా చెన్నై మెట్రో రెండో దశ విస్తరణ పనులకు మోడీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మెట్రో రెండో దశ విస్తరణకు రూ.63,246 కోట్లతో తమిళనాడు ప్రభుత్వం పంపిన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## హనుమకొండలో దారి దోపిడీ ఘటనలో ముగ్గురు అరెస్ట్

# ఏసీపీ దేవేందర్ రెడ్డి




**మన వార్త** ఆటో కోసం ఎదురుచూస్తున్న ఓ యువకుడిని శ్మశాన వాటికకు తీసుకెళ్లి తీవ్రంగా కొట్టడంతో పాటు నగదు, సెల్?ఫోన్ తో తీసుకుని పరారైన దారి దోపిడీ దొంగలను హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.కేసు నమోదైన 12 గంటల్లోనే నిందితులను పట్టుకుని బుధవారం రిమాండ్‌కు తరలించారు. హనుమకొండ ఏసీపీ దేవేందర్?రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హసన్ పర్తి మండలం దేవన్నపేటకు చెందిన రాజ్?కుమార్?ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తుంటాడు. సోమవారం పని ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు ఆటో కోసం గోపాలపూర్? క్రాస్? రోడ్డు వద్ద ఎదురుచూస్తుండగా.. హనుమకొండ లష్కర్?సింగారం ప్రాంతానికి చెందిన జన్ను రాజ్?కుమార్, పోచమ్మ మైదాన్‌కు చెందిన కట్కూరి యాకుబ్?, ఆయన భార్య కట్కూరి రేణుక అక్కడికి వచ్చారు. ఆటో కోసం ఎదురుచూస్తున్న రాజ్?కుమార్? వద్దకు వెళ్లి అకారణంగా అతడిపై దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా కొట్టి గుర్తు తెలియని ఆటోలో పోచమ్మకుంట శ్మశాన వాటికలోనికి తీసుకెళ్లారు.అక్కడ మరోసారి అతడిపై దాడి చేసి, అతని వద్ద ఉన్న రూ.10 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను గుంజుకున్నారు. అనంతరం బాధితుడి ఫోన్?పే నుంచి మరో రూ.వెయ్యి తమ ఖాతాలోకి ట్రాన్స్? ఫర్? చేయించుకుని, అక్కడి నుంచి తప్పించుకుని పరారయ్యారు. బాధితుడు రాజ్? కుమార్? వైద్య పరీక్షలు చేయించుకున్న అనంతరం మంగళవారం సాయంత్రం హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే సీఐ సతీశ్?, ఎస్సై సతీశ్? ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. నిందితుల నుంచి రూ.900 నగదు, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణం...



**-శ్రీ కామేశ్వరి సమేత ఐశ్వర్యేశ్వర స్వామి దేవాలయం సింహగిరి...**

**-అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే**

**మహబూబ్ నగర్. అక్టోబర్ 03. (మన వార్త ప్రతినిధి):** దేవి నవరాత్రులు సందర్భంగా గురువారం మహబూబ్ నగర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ కామేశ్వరి సమేత ఐశ్వర్యేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్ఠించిన దుర్గా మాత అమ్మ వారికి పట్టువస్త్రాలను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమర్పించారు. అంతకుముందు మార్కెట్ యార్డు నుంచి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వరకు శివుడి ముఖ కవచాన్ని, పట్టువస్త్రాలు , కలశం ఊరేగింపు గా తీసుకుని వచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కి అర్చకులు వేద ఆశీర్వాదం , తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై అచ్చన్న, పోల శ్రీనివాస్, కె.చంద్రశేఖర్ , యం.లక్ష్మినారాయణ, ఓం ప్రకాష్ , యం.ప్రకాశ్, బి.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి



**జహీరాబాద్, అక్టోబర్ 3 ( మన వార్త):** నూతనంగా ప్రారంభించిన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొన్నారు. జహీరాబాద్ పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తలు అల్లాడి నర్సింలు, అనీల్ జాజు లు కలిసి ఎస్వి షాపింగ్ మాల్ ను నెలకొల్పారు. అట్టి షాపింగ్ మాల్ ను జహీరాబాద్ ఎంపి సురేశ్ శెట్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి, మంచి నాణ్యతమైన వస్త్రాలను అందించి, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నాయకులు తన్వీర్, హుగ్గెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ మెంబర్ ను కలిసిన ఓయూ జేఏసీ



**- కోఆర్డినేటర్ దుర్గం మల్లేష్**

**మంచిర్యాల్ అక్టోబర్ 03 ( మన వార్త ప్రతి నిధి )** ఈరోజు హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మలిదశ తెలంగాణ ఉస్మానియా విద్యార్థి ఉద్యమ నాయకురాలు, ఉస్మానియా యూనివర్సిటీ ఉక్కు మహిళ, %భూజజ% రాష్ట్ర ప్రధానకార్యదర్శి, బాల లక్ష్మి బీసీ కమిషన్ మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం రాష్ట్రంలో ఉన్న బిసి సంక్షేమం మరియు కుల గణన గురించి చర్చించడం జరిగింది.

## తెలంగాణ శాసమండలి చీఫ్ విప్ గా నియమితులైన ఎమ్మెల్సి మహేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,03,(మన వార్త)**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ శాసమండలి చీఫ్ విప్ గా నియమితులైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం సుధీర్ రెడ్డి,మేడ్చల్ ఇంచార్జ్ వజ్రాష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,అంబర్ పేట్ నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం...



**జమ్మికుంట, అక్టోబర్ 3 (మన వార్త ప్రతినిధి ):** ప్రధాన మూలవు లో భాగీరథి వాల్ సంపు నోరెళ్ళబెట్టి కాచుకు చూస్తుంది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఫర్టిలైజర్ గల్లి, ఐసీఐసీఐ బ్యాంక్ ప్రక్కనవున్న ప్రధాన మూల మలుపు పాఠశాల సమీపంలో వద్ద భగీరథ వాల్ సంపు కు సిబ్బంది మరమత్తులు చేసి పై కప్పు వేయకుండా వదిలేశారు. నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో విద్యార్థులకు ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. మ్యాన్ హోల్ ప్రమాదాలు రోజు ఎన్నో చూస్తూ ఉన్నాం. వాటిని చూసైనా ఎలాంటి ప్రమాద%శీ% జరగక ముందే అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం చేస్తున్నారు. ముఖ్యంగా ఇలాంటి ఓపెన్ చేసి ఉన్న మ్యాన్ హోల్స్ తో ప్రమాదం పొంచి ఉందని ఈ దారిలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు నిత్యం వెళుతుంటారు, ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందిచి ముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు, ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

# వీధి కుక్క దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు..



**జమ్మికుంట, అక్టోబర్ 03( మన వార్త ప్రతినిధి):** వీధి కుక్క స్వైర విహారంతో మూడేళ్ల చిన్నారికి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొడుతున్న సంఘటన జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల వివరాల ప్రకారం మద్దర్ల అక్షర అనే మూడేళ్ల చిన్నారి పై వీధి దాడి చేయగా పెదవి,నాలుకకు తీవ్ర గాయాలు అయ్యాయి. హన్మకొండ లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. చిన్నారి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. రెండు రోజుల క్రితం ముగ్గురిపై దాడికి వ్యక్తులను గాయపరచాయని ఆవేదన వ్యక్తం చేశారు. భయాందోళనకు గురిచేస్తున్న కుక్కను చంపాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ ముందు గ్రామస్తుల నిరసన తెలిపారు. వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శిని కోరారు. చర్యలు చేపడతామని కార్యదర్శి చెప్పారు..

# నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు



**వేములవాడ, అక్టోబర్ 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):** 2025 జనవరిలో జరుగు ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 2021 మార్చి 31 వరకు డిగ్రీ పూర్తిచేసిన పట్టభద్రుల ఓట్ల నమోదు భారీ ఎత్తున చేపట్టి, కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నమోదు ప్రక్రియకు కావలసిన ధ్రువీకరణ పత్రాలు,డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రుల డిగ్రీ మెమో లేదా ప్రొవిజినల్, ఆధార్ కార్డు, ఫోటో, ఓటర్ గుర్తింపు కార్డు, జతపరచి ఆన్ లైన్ లో ఫారం 18 నింపి అప్లికేషన్ చేస్తే వచ్చే అప్లికేషన్ ఐడితో కూడిన ప్రింట్ కాపీని ఆయా మండలాల తహసిల్దార్ కార్యాలయంలోని ఎన్నికల విభాగంలో అందించాలని, లేదా ఆఫ్ లైన్లో ఎన్నికల విభాగంలోని ఫారం 18 దరఖాస్తు తీసుకొని అక్కడే సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జతపరచి రశీదు పొందవచ్చని ఆయన తెలిపారు.

# నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్న మంత్రి కొండా సురేఖ



**అక్టోబర్ 3( మన వార్తా) ప్రతినిధి** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను విమర్శించే క్రమంలో సినీ ఇండస్ట్రీ గురించి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలకు ఎవరైనా మనస్తాపానికి గురైతే వాటిని బేషరుతగా వెనక్కు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. దీంతో ఆమె సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తన వ్యాఖ్యలనుఉపసంహరించుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు. మహిళల పట్ల ఒక నాయకుడు చిన్న చూపు ధోరణి ప్రశ్నించడమే కానీ మీ మనోభావాలను దెబ్బతీయడం కాదంటూ మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. నా వ్యాఖ్యల ఉద్దేశం మహిళల పట్ల ఒక నాయకుడిగా చిన్న చూపు ధోరణని ప్రశ్నించడమే కానీ మీ మనోభాలను దెబ్బతీయాలని కాదు అంటూ కొండా సురేఖ వివరణ ఇచ్చారు. స్వయం శక్తితో మీరు ఎదిగిన తీరు నాకు కేవలం అభిమానం కాదు..అదర్శం. నా వ్యాఖ్యలపట్ల మీరు కానీ. మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైనట్లయితే నా వ్యాఖ్యలను పూర్తి ఉపసంహరించుకుంటున్నానుమీరు అన్యద భావించవద్దు అంటూ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు కొండాసురేఖ. ఇక నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. చాలా మంది హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకుని విడాకులు తీసుకోవడానికి కేటీఆర్ కారణమంటూ సంచలన ఆరోపణలు చేశారు మంత్రి కొండా సురేఖ

# సినీ ప్రముఖులను టార్గెట్ చేయడం సిగ్గుచేటు



**అక్టోబర్ 3( మన వార్తా ప్రతినిధి )** కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రస్తుతం అటు రాష్ట్ర రాజకీయాల్లో ఇటు సినీ ఇండస్ట్రీలో తీవ్ర దూమరాన్ని రేపుతున్నాయి. తాజాగా మంత్రి వ్యాఖ్యలపై టాలీవుడ్ అగ్రనటుడు చిరంజీవి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండ సురేఖ అనుచిత వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. మహిళా మంత్రి ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు చూసి కలత చెందినట్లు పేర్కొన్నారు. వార్తల్లో నిలిచేందుకు, వారి స్వార్థ రాజకీయాల కోసం సినీ కుటుంబాలను టార్గెట్ చేసుకొని మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. మంత్రి వెంటనే సినీ లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు చిరంజీవి తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్ పెట్టారు

## రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, అక్టోబర్ 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో అసెంబ్లీ,కౌన్సిల్ మహిళా ఉద్యోగులు,సిబ్బంది గురువారం బతుకమ్మలు పేర్చి అసెంబ్లీ లాబీల్లోని మెంబర్స్ లాంజ్ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ ఎమ్మెల్యే తో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమానికి కృషి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**-ఘనంగా వయో వృద్ధుల వారోత్సవాలు...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 03, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. వయో వృద్ధుల వారోత్సవాల సందర్భంగా స్త్రీ శిశు వయోవృద్ధుల దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియం లో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని వయో వృద్ధుల ఆశ్రమాల్లో చెస్, క్యారం, లూడో ఆటల పరికరాలు, డీటీహెచ్ అందుబాటులో ఉంచామని, వారిని తీర్థ యాత్రలు, విహార యాత్రలకు, సినిమాలకు తీసుకెళ్తున్నమని వివరించారు. జిల్లాలోని రెండు ప్రభుత్వ, నాలుగు ప్రైవేట్ ఆశ్రమాల్లో మొత్తం మంది ఉన్నారని వెల్లడించారు. తమ పేరిట ఉన్న ఆస్తి, ఇతరాలు మొత్తం పిల్లలకు ఇవ్వకూడదని, తమ కూడా పెట్టుకోవాలని సూచించారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులను, పోలీసు వారిని, వైద్యాధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు."తల్లి దండ్రుల మరియు వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, 2007" ప్రభుత్వం తీసుకువచ్చిందని, 14567 అనే టోల్ ఫ్రీ నెంబరును ప్రవేశపెట్టిందని వివరించారు. ఉదయం 8 గంటలనుండిహో సాయంత్రం 8 గంటల వరకు తెలిపారు. అనంతరం పలువురు వృద్ధుల ఆశ్రమాల బాధ్యులను సన్మానించారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా వైద్యాధికారి వసంత రావు, ఆయాశాఖల అధికారులు, పలు ఆశ్రమాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆశాదీప్ రెడ్డి సొంత నిధులతో సిసి రోడ్, డ్రైనేజీ పనులు



**అక్టోబర్ 3. మన వార్త ప్రతినిధి.** కల్వకుర్తి నియోజకవర్గం తాండ్ర గ్రామం లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి. గ్రామ అభివృద్ధి కోసం పదవ వార్డు లో సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేయించడానికి తమ సొంత నిధులు 10 లక్షల తో ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఇట్టి కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి. జై సింహ రెడ్డి. కాయితి ఆశాదీప్ రెడ్డి. భూమి పూజ నిర్వహించి కొబ్బరికాయ కొట్టిన అనంతరం. వారు మాట్లాడుతూ గతంలో ఎన్ ఆర్ జి కొన్ని పనులు చేయడం జరిగిందని నిధులు కూడా అంతంత మాత్రమే ఉన్నాయని. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిరంజీవి కాయితి ఆశాదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని. తాండ్ర గ్రామంలో స్వచ్ఛందంగా తన వంతు సహాయాలు చేస్తూ గ్రామ ప్రజలకు ఊరికి పెద్ద కొడుకు లాగా మంచి పేరు తెస్తున్నాడని వయసుచిన్నదైనా సహాయం చేసే విషయంలో మనసు గొప్పదని. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తాండ్ర గ్రామంలో ఆశాదీప్ రెడ్డి తాండ్ర గ్రామ వాసిగా ఉండటం మేము ఎంతగానో అదృష్టంగా భావిస్తున్నామని, అది కూడా కీర్తిశేషులు కాయితి ప్రభాకర్ రెడ్డి. తనయుడుగా తాండ్ర గ్రామానికి సహాయం అందించడంలో తనదైన శైలిలో ముద్ర చాటుకున్నారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి. అంతేకాకుండా రాజకీయంలో కూడా రాణించేలా మా అందరి అండదండలు ఉంటాయని రానున్న జెడ్పి చైర్ పర్సన్ ఎన్నికల్లో అన్ని అంగులున్న ఏకైక వ్యక్తి . మన ఆశాదీప్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం తాండ్ర గ్రామానికి చెందిన జాంగిర్ తల్లి మరణించడంతో అతని కుటుంబాన్ని పరామర్శించారు అన్ని విధాలుగా మేము మీకు అండగా ఉంటామని జాంగిర్ కు తమ సహాయం ఉంటుందని. కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో .బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి. జెసింహ. వార్డ్ మెంబర్ బాల కిష్టి. అశోక్. విజయ్. బాలస్వామి. మహేష్. పరుశరాములు. సాయికుమార్. శ్రీకాంత్. ఆంజనేయులు . వార్డ్ మెంబర్ వెంకటయ్య .చంద్రయ్య. కృష్ణయ్య. తాండ్ర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్



**-బేడ బుడగ జంగాల కాలనీలో మొరంపోసి చదును చేయించారు...**

**హుజూరాబాద్, అక్టోబర్ 03(మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గతంలో హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ లోని బేడ బుడగ జంగాల కాలనీకి వెళ్లినప్పుడు అక్కడ నివసించే ప్రజలు మా కాలనీ యొక్క అవస్థలు చూడమని ప్రణవ్ కు తెలుపగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే మీ కాలనీకి తగిన సాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రోజున ఆ కాలనీలో మొరం పోయించి చదును చేపించారు.భారీ వర్షాలు కురుసిన ప్రతీ సమయంలో కాలనీ అస్తవ్యస్తం అవుతుందని,ఇన్నాళ్లుగా తమ కాలనీనీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడనీ,సమస్య చెప్పిన కొద్దిరోజుల్లోనే పరిష్కారం చూపిస్తున్న ప్రణవ్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,బెడ బుడిగ జంగాల నాయకులు పాల్గొన్నారు.

## మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకుడికి అదనపు కలెక్టర్ సన్మానం



**గంభీరావుపేట అక్టోబర్ 3,మన వార్త ప్రతినిధి**
18 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా సొంత ఇంటిలో ప్రభుత్వ సహాయం ఇప్పటివరకు తీసుకోకుండా విశిష్ట సేవలు స్వయంగా అందిస్తూ వృద్ధులకు అండగా నిలుస్తున్న మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్ ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఉత్తమ సేవలకు గాను అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ సమీకృత కలెక్టర్ ఆడిటోరియంలో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ వృద్ధాశ్రములు లేని నాడు జిల్లాలో ఆధారం లేని ఏ వృద్ధులకైనను మా అనాధ వృద్ధాశ్రమము నందు చేర్చుకుని మాకు సహకరించారని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం అన్నారు. ఇంతమంది వృద్ధులను ఆదరించి అక్కున చేర్చుకుని సేవలు అందిస్తున్న నరసయ్య గౌడ్ అభినందనీయులని ఏఎస్పీ చంద్రయ్య ప్రశంసించారు. ఏలాంటి సహకారమైన వృద్ధులకు అందించటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. వీరి వెంట ఏఎస్పీ చంద్రయ్య జిల్లా వైద్యాధికారి వసంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పురోహితులు నందబాల శర్మ జన్మదిన వేడుకలు



**గజ్వేల్ అక్టోబర్ 03(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ధర్మ రక్షణలో ముందువరుసలో ఉండే ప్రముఖ పురోహితులు చాడ నందబాల శర్మ పుట్టినరోజు సందర్భంగా గురువారం గజ్వేల్ మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద గజ్వేల్ యువత ఆధ్వర్యంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు, యువజన ప్రతినిధులు మంతూరి నాగరాజు, ప్రేమ్ కుమార్, రాజు, నాగరాజు, భాస్కర్, వెంకటేష్, వేణు,ఆధ్వర్యంలో నంద బాల శర్మ కు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కొండా సురేఖ వ్యాఖ్యలు బాధాకరం

**-మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్...**



**హన్మకొండ అక్టోబర్ 3(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** గత రెండు రోజులుగా సురేఖ తోటి మహిళలను అని కుడా చూడకుండా చేస్తున్న విమర్శలు చాలా బాధాకారం. మహిళగా, మహిళా మంత్రిగా వారు మాట్లాడిన మాటలను మహిళా లోకం ఖండిస్తోంది .అమ్మా సురేఖ మహిళలు బతుకమ్మ పండుగ ఆనందంగా గడుపుతున్న సందర్భంలో మీ చర్యల ద్వారా వారు బాధపడుతున్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు కోసం ప్రతిపక్ష%శీ% పోరాడుతుంది. బాధ్యత గల మంత్రిగా మీరు అవి అమలు చేయాలి, వాటి అమలు గురించి ప్రజలు అడుగుతున్న సందర్భం .మూసీ వెంట ప్రభుత్వం చేస్తున్న చర్యలకు, కేటీఆర్, బీఆర్ఎస్ పట్ల ప్రజలు చూపుతున్న ప్రేమను తట్టుకోలేకే విమర్శించడం లక్ష్యంగా చేసుకుంటున్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే విమర్శలకు దిగుతూ డైవర్షన్ పాలిటిక్స్‌కి దిగుతున్నారు. హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడుతోంది. మూసీ పేరుతో 1.5 లక్షల కోట్లు దోపిడీ దిగుతుంది.మహిళలు ఏడుస్తుంటే అండగా ఉంటున్న కేటీఆర్ పై విమర్శలా వారిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలి అయన హెచ్చరించారు

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా బరిలో బుస్స దశరథం..



**వేములవాడ అక్టోబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బటి ప్రవీణ్ ).**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం(మహాసభ ) ఎన్నికలు ఈ నెల 13 న జరుగనున్నాయి, వేములవాడ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక, వ్యాపార వేత్త బుస్సా దశరథం జిల్లా అధ్యక్షునిగా బరిలో ఉన్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా బుస్స దశరథం మాట్లాడుతూ ఇప్పుడు జరగబోయే జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎలక్షన్లో తాను పోటీ చేస్తున్నానని రాజన్న సిరిసిల్ల జిల్లా కు సంబంధించిన అన్ని మండలాల ఆర్యవైశ్యులకు తాను అండగా నిలుస్తానని, మరియు ఆర్యవైశ్యులకు ఏ ఆపద వచ్చిన తాను అండగా నిలుస్తానని తెలియజేశారు. రాష్ట్ర మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు తమకు సహకరించినట్లయితే జిల్లా ఆర్య వైశ్య సంఘం ను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకు వెళ్తానని అన్ని రంగాలలో ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ నెల 13 న జరిగే ఎలక్షన్లలో సభ్యులు అందరూ ఓటు వేసి తనకు మద్దతు తెలిపి, అఖండ మెజారిటీ తో గెలిపిం చాలని కోరడం జరిగింది.

## ప్రారంభమైన దేవి నవరాత్రుల ఉత్సవాలు..



**-కొలువుదీరిన అమ్మవారు...**
**జమ్మికుంట, అక్టోబర్ 03( మన వార్త ప్రతినిధి):**
హిందువులకు ముఖ్యమైన పండుగలలో దసరా ఒకటి. తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు దసరా పండుగ వేడుకలు నిర్వహిస్తారు. శరత్నవరాత్రుల లో భాగంగా విద్యుత్ కాంతులతో ,రకరకాల సిరిస్ బలుబులతో దేవీ మండపాలను సుందరంగా తీర్చి దిద్దారు. డప్పు చప్పుళ్ళు దేవి విగ్రహాలను మండలాలకు తరలించారు. తొమ్మిది రోజులపాటు అమవారికి ఉదయం, సాయంత్రం విశేష పూజలు,నైవేద్యాలు, చండి యాగాలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజులపాటు రోజుకో అవతారంలో అమ్మవారు దర్శనమివ్వనున్నారు.

# స్పందనకు సంతోషం



**-మన వార్త కథనానికి స్పందన ...**
**-దుకాణ యజమానులకు కౌన్సెలింగ్...**
**జమ్మికుంట,అక్టోబర్ 03(మన వార్త ప్రతినిధి)** పట్టణంలో అధికమవుతున్న ట్రాఫిక్ సమస్యలు,జమ్మికుంట పట్టణంలో రద్దీ పెరగడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది.పట్టణంలో పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో ఈ సమస్యలు ప్రధాన కారణమని స్పష్టమవుతుంది. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలవడంతో ఈ సమస్య ఏర్పడుతుంది.బస్టాండ్ సమీపంలోని పారిజాత హొటల్,డాల్ఫిన్ టి పాయింట్ వద్ద మధ్యాహ్నం,సాయంత్రం అయిందంటే వాహనాల రద్దీ ఏర్పడుతుంది. .టి, టిఫిన్, చాయ్ సమోసా కోసం వచ్చే వారు ఇష్టానుసారంగా వాహనాలను నిలిపి వెళున్నారు.వాహనాల సగం రోడ్డువరకు నిలపడం తో బస్టాండ్ లోకి వచ్చే బస్సులకు,ప్రజలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది.పలుమార్లు ప్రమాదాలు జరిగిన ఘటనకు వున్నాయి. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసులు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అని మన వార్త పత్రికలో వచ్చిన కథనానికి పట్టణ సీఐ రవి స్పందించారు. గాంధీ చౌరస్తా నుండి ఫ్లైఓవర్ బ్రిడ్జి, బస్టాండ్ దగ్గర రోడ్డు ఇరువైపులా గల వున్న దుకాణాల యజమానులను గురువారం పిలిచి బస్టాండ్ సమీపంలోని డాల్ఫిన్ హొటల్ వద్ద కౌన్సెలింగ్ ఇచ్చారు. షాప్ ముందు ఇతర దుకాణాల ఎవ్వరూ పెట్టరాదు, మరియు షాప్ ముందు వున్న తెల్ల గీత లోపలనే వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి, లేని యెడల షాప్ యజమానికి నోటీసులు ఇచ్చి చట్ట పరమయిన చర్యలు తేసుకోబడునని హెచ్చరించారు.ఇష్టానుసారంగా వాహనాలు నిలిపినా నిబంధనలను ఉల్లంగించినా చర్యలు తప్పవని వాహనదారులకు హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని సూచించారు. సిఐ తో పాటు ఎస్సై ఆరోగ్యం, సిబ్బంది వున్నారు.


వార్త
పట్టణంలో అధికమవుతున్న ట్రాఫిక్ సమస్య...
- పెరిగిన వాహనాల రద్దీ...
- నిర్లక్ష్యంగా నియంత్రణ చర్యలు...
- పట్టించుకోని ఉన్నతాధికారులు...
- ఇబ్బందుల్లో ప్రజలు...
- ఫోటోలు తీయడం జరిమానాలు వేయడంతోనే సరి...

## పి.హెచ్.డి అడ్మిషన్స్ లలో న్యాయం కోసం పురుగుల మందు త్రాగె ప్రయత్నం

# సెల్ టవర్ ఎక్కి ఆత్మ హత్య యత్నం చేసిన విద్యార్థులు



**-రిజిస్ట్రార్ మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు..**
**హన్మకొండ అక్టోబర్ 3(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** కాకతీయ యూనివర్సిటీలో కేటగిరి-2 సెకండ్ లిస్ట్ లో పి.హెచ్.డి అడ్మిషన్స్ లలో రాని తమకు న్యాయం చేయమని అనేక సార్లు ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ దగ్గరికి వెళ్లి అభ్యర్థించుకొగా మరియు ప్రభుత్వంలోని పలువురు మంత్రులు కూడా విద్యార్థులకు న్యాయం చేయమని చెప్పినప్పటికి రిజిస్ట్రార్ ప్రొ. మల్లారెడ్డి ఇంచార్జ్ వీ.సీ వాకటి కరుణకు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుదోవా పట్టిస్తున్నారని విద్యార్థులు వాపోయారు అంతేకాకుండా పీహెచ్డీ అవకతవకలపై పోరాటం చేసింది మేము ప్రభుత్వం అడ్మిషన్స్ ఇచ్చేలా ఒత్తిడి తెచ్చింది మేము తీరా మాకు అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ వాకటి కరుణ విద్యార్థులకు సీట్లు పెంచి న్యాయం చేయాలని రిజిస్ట్రార్ బాధ్యత అప్పగిస్తే రిజిస్ట్రార్ సీట్లు పెంచకుండా అడ్డుపడుతూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని విద్యార్థులలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రశాంతంగా ఉన్న యూనివర్సిటీ లో గొడవలకు దారితీసేలా ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని మేము తెలంగాణ మరియు సామజిక ఉద్యమాలు చేసి తీవ్రంగా నష్టపోయామని మాకు సీటు ఇచ్చి న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు. అడ్మిషన్ వచ్చే వరకు పోరాడుతాం, ప్రాణాలైనా అర్పిస్తాం అని రిజిస్ట్రార్ మల్లారెడ్డిని హెచ్చరించారు.యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి సోషల్ సైన్స్ డీన్ ప్రొ.మనోహర్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొ.సురేష్ లాలూ మరియు యూనివర్సిటీ ఈ.సి మెంబెర్ డా.చిర్రా రాజు వచ్చి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో టవర్ దిగారు.ఆందోళన చేసిన వారిలో మందా నరేష్ బోట్ల మనోహర్ ,బందీగా రాకేశ్,తిరుపతి నాయక్,సారుపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పత్రాలు విడుదల ...ఈ ఒక్క కార్డుతోనే 30 రకాల ప్రభుత్వ సేవలు...!

**మన వార్త** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.వన్ స్టేట్ - వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన సర్వే పత్రాలను సికింద్రాబాద్‌లోని సిఖ్ విలేజ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. “రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతుబీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు 30 శాఖలు 30 రకాలుగా సమాచారం సేకరించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. అలా కాకుండా అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేస్తారు. ఇందుకోసం 3 నుంచి 5 వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ప్రతిపక్షాలు దీనిపై ఎవైనా సూచనలు, సలహాలు ఉంటే ఇవ్వాలి” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.మార్పుచేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చు%ొకుటుంబంలో సభ్యులు పెరిగినందున ప్రజలంతా కుటుంబ డిజిటల్ కార్డు కోసం వివరాలను నమోదు చేయించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందులో అవసరమైన మార్పుచేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చన్నారు. ఒక్క క్లిక్ తో కుటుంబ సమగ్ర సమాచారం ఉండాలన్న ఆలోచనతో ఈ విధానం తీసుకొచ్చామని చెప్పారు. ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుందన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. హైడ్రా మీద అసెంబ్లీలో చర్చ పెడితే బీఆర్ఎస్ వాళ్ల రాలేదని దుయ్యబట్టారు. ఆ రోజు కనీసం సూచనలు కూడా చేయలేదన్నారు. పేదల కోసం ఏదైనా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. కానీ మా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని చెప్పారు.

